05ATP04_05ATP04.qxd 04-10-2025 PM 11:06 Page 1



## మండల కన్వీనర్ ఆధ్వర్యంలో రహదారికి మరమ్మతులు



రోడ్డు మరమ్మతులు చేపడుతున్న దృశ్యం

**యల్లనూరు, అక్టోబర్ 4 ప్రభాతవార్త**

యల్లనూరు నుండి కృష్ణాపురం గ్రామం వరకు ఉన్న రహదారి దెబ్బతినడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో స్థానిక టిడిపి నాయకులు రహదారి పరిస్థితిని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ దృష్టికి తీసుకెళ్లారు. ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ స్థానిక టిడిపి మండల కన్వీనర్ దొడ్లో రామాంజనేయులును రహదారి మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆదేశించడంతో శుక్రవారం జెసిపి, డోజర్ల సాయంతో పనులు ప్రారంభించారు. ఈ పనులను మండల కన్వీనర్ దొడ్లో రామాంజనేయులు, మండల యువ నాయకుడు దొడ్లో హనుమయ్య పర్యవేక్షించారు.

## పేరం స్వర్ణలతను పరామర్శించిన తలారి రంగయ్య



పేరం స్వర్ణలతను పరామర్శిస్తున్న మాజీ ఎంపి తలారి రంగయ్య

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 4 ప్రభాతవార్త**

హైదరాబాద్‌లో బ్రెయిన్ సర్జరీ చేయించుకుని తాడిపత్రి పట్టణంలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పేరం స్వర్ణలతను శనివారం వైఎస్ఆర్‌సిపి పిఎసి సభ్యులు, కళ్యాణదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త తలారి రంగయ్య ఆమె ఇంటికి వెళ్లి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## విశేష అలంకరణలో దర్శనమిచ్చిన శ్రీరంగనాథస్వామి

**తాడిపత్రిరూరల్, అక్టోబర్ 4 ప్రభాతవార్త**



తాడిపత్రి మండలం ఆలూరు కోనలో వెలసిన శ్రీరంగనాథ స్వామి శనివారం విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు సుబ్బారావు, రంగనాథశర్మ, ఇంద్రకుమార్‌శర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామిని వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, ఆకుపూజలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడిసాయి బాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, సిబ్బంది కాశీ పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గ్యార్మీ వేడుకలు



స్వామివారి గంధం, జెండాలను ఊరేగిస్తున్న దృశ్యం

**యాడికి, అక్టోబర్ 4 ప్రభాతవార్త**

మండలంలోని రాయలచెరువు గ్రామంలో ముస్లిం సోదరులు శనివారం స్థానిక మహబూబ్ సుభహాని జెండా కట్ట వద్ద గ్యార్మీ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారి గంధాన్ని ప్రత్యేక వాహనంలో ఉంచి జెండాలతో ఊరేగింపుగా వెళ్లారు. పలు ఆధ్యాత్మిక వచనాలు వల్లిస్తూ అల్లాను స్తుతిస్తూ ఈ ఊరేగింపు జరిగింది. అనంతరం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## గ్యార్మీ వేడుకలో పాల్గొన్న నాగూర్ షరీఫ



వేడుకలో పాల్గొన్న నాగూర్ షరీఫ

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 4 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని కృష్ణాపురం 5 రోడ్డులో శనివారం నిర్వహించిన గ్యార్మీ వేడుకలో అనంతపురం జిల్లా వైఎస్ఆర్‌సిపి మహిళా కార్యదర్శి నాగూర్ షరీఫ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఆధ్వర్యంలో హాజరైన వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## కోనఉప్పలపాడులో మ్యాజిక్ డ్రైన్



మ్యాజిక్ డ్రైన్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

**యాడికి, అక్టోబర్ 4 ప్రభాతవార్త**

మండలంలోని కోనఉప్పలపాడు గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో భాగంగా శనివారం ఇన్‌చార్జ్ ఎంపిడిఒ శశికళ ఆధ్వర్యంలో మ్యాజిక్ డ్రైన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తాడిపత్రి క్లస్టర్ సహాయ సంచాలకులు పుల్లారెడ్డి కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ పని వల్ల కాలనీలో మురుగునీరు రహదారిపైకి వచ్చి ప్రజలకు అనారోగ్యం కలగకుండా ఈ డ్రైన్‌లో ఇంకిపోవడం జరుగుతుందని, ఈ పని వల్ల శానిటేషన్ కూడా చాలా బాగుంటుందని ఏపిడి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఒ చిన్న మద్దిలేటి, సిబ్బంది బాబాఫక్రుద్దీన్, కార్యదర్శి అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## దసరా కానుకతో ఆటో డ్రైవర్ల కళ్లలో ఆనందం కనిపిస్తోంది

**-ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభంలో జెసి ప్రభాకర్‌రెడ్డి**




చెక్కు అందచేస్తున్న మున్సిపల్‌చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 4 ప్రభాతవార్త**

దసరా కానుకతో ఆటో డ్రైవర్ల కళ్లలో ఆనందం కనిపిస్తోందని మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలో శనివారం నిర్వహించిన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో జె.సి ప్రభాకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే కార్యాలయం నుండి భారీ ఆటో ప్రదర్శ చేపట్టారు. ఇందులో భాగంగా జె.సి ప్రభాకర్‌రెడ్డి ఖాకీ దుస్తులు ధరించి ఆటో నడిపి అందరిని ఉత్తేజపరిచారు. అనంతరం ఆటో డ్రైవర్లతో కలిసి గాంధీ సర్కిల్ వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. ఈ ప్రదర్శనలో ఆటో డ్రైవర్లు, నాయకులు భారీగా పాల్గొని జె.సి ప్రభాకర్‌రెడ్డితో తమ ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం గాంధీ సర్కిల్ వద్ద ఆటో డ్రైవర్లతో కలిసి పథకం ప్రారంభించారు. ఈ సందర్భంగా జె.సి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 11 లక్షల కోట్లు అప్పులు పెట్టిపోయారని, కానీ సిఎం చంద్రబాబు 15 నెలల్లోనే ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలు నెరవేరుస్తున్నారన్నారు. గత ప్రభుత్వం కేవలం కొంత మంది ఆటో డ్రైవర్లకు 10 వేలు ఇచ్చిందని ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో 15 వేలు ప్రతి ఏటా అందజేయడం జరుగుతుందన్నారు. రవాణా రంగం వృద్ధికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందన్నారు. రాష్ట్రంలో మొత్తం 2.90 లక్షల మందికి 436 కోట్లు అందజేస్తున్నారన్నారు. జిల్లాలో 9,275 మందికి లబ్ధి చేకూరుతోందన్నారు. అనంతరం తాడిపత్రికి చెందిన ఆటో డ్రైవర్లకు సంబంధించి మెగా చెక్కును జె.సి ప్రభాకర్‌రెడ్డి అందచేశారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, ఆటో డ్రైవర్ల కుటుంబాలు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గ్యార్మీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జె.సి



ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జె.సి

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 4 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలో శనివారం జరిగిన గ్యార్మీ వేడుకల్లో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింసోదరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట పలువురు టిడిపి కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు



మాట్లాడుతున్న ఆర్ఎస్ఎస్ ప్రముఖులు

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 4 ప్రభాతవార్త**

పట్టణంలో శనివారం ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆర్ఎస్ఎస్ స్థాపించి నేటి విజయదశమికి 100 సంవత్సరాలు కావడంతో దేశవ్యాప్తంగా సంవత్సర కాలంపాటు నిర్వహించే ఉత్సవాలలో భాగంగా నేడు పట్టణంలోని సంజీవనగర్ మూడవ రోడ్డులోని శ్రీవాణి హైస్కూల్‌లో తాడిపత్రి ఖండ మహారాణా ప్రతాప్ బస్తీ ప్రముఖ్ సిబి మధుసూదనరావు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిన్న పిల్లల డాక్టర్ పివి భానుసుజిత్‌రెడ్డి విచ్చేశారు. కార్యక్రమంలో ప్రధాన వక్తగా నెల్లూరు నగరానికి చెందిన రిటైర్డ్ ఆర్టీసి సూపరింటెండెంట్ పుట్టా శేషు అధ్యక్షత వహించారు. ఆయన హిందూ బంధువులను ఉద్దేశించి మంచి ఉపన్యాసం అందించారు. హిందువులంతా కలిసి మెలసి ఉండటమే కాకుండా, కుటుంబంలో నైతిక విలువలతో కూడకుని మెలగాలని కోరారు. మన తల్లిదండ్రులు కుటుంబాన్ని ప్రేమించడం నేర్పిస్తే, రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ (ఆర్ఎస్ఎస్) దేశాన్ని ప్రేమించటం నేర్పిస్తుందన్నారు. మన దేశం మన ధర్మం అనేది ఎప్పుడూ మరవకూడదని చెప్పారు. దేశం కోసం డాక్టర్ జీ చేసిన సేవలను కొనియాడారు. స్వామి వివేకానంద, శ్రీసీతారాముల గురించి, అనేకమంది దేశంకోసం శ్రమించారని, అదే ఈదేశానికి ఉండే అరుదైన గౌరవం అంటూ సందేశం ఇచ్చారు. అనంతరం స్వయంసేవకులు నమస్తే సదా వత్సలే మాతృభూమే అంటూ ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో ఖండచాలక్ సామల వెంకటరామిరెడ్డి, కత్తి రామచంద్రారెడ్డి, కనికరం చిరంజీవులు, బీజెపి నాయకులు అంకాల్‌రెడ్డి, లాయర్ ప్రతాప్‌రెడ్డి, చవ్వా రంగనాథరెడ్డి, పలువురు స్వయం సేవకులు, విహెచ్‌పి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నిరవధిక సమ్మె పోస్టర్లు ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 4 ప్రభాతవార్త**

పవర్ జాక్ నాయకులు ఈ నెల 8వతేదీ చలో తిరుపతి పిలుపు నివ్వడం జరిగింది. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని యాజమాన్యానికి అల్టిమేట్ చేస్తూ నిరవధిక సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవఅధికారులు ఏఏఒ నరసయ్య రాజారావు, పవర్ జాక్ నాయకులు వద్దే వెంకటేష్, యు.రమేష్, పావురాల శీనయ్య, నజీర్, వెంకటరామిరెడ్డి, మోహన్‌రెడ్డి, జిలాన్, జాకీర్, శివ, జయ, బాబా, కృష్ణమనాయుడు, జెపి. విశ్వనాథ్, శేఖర్, అమీర్, కార్మికులు పాల్గొన్నారు.

## మండల టిడిపి కన్వీనర్ జయచంద్రకు మాతృవియోగం

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 4, ప్రభాతవార్త**



శివమ్మ (ఫైల్ ఫోటో)

మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ శెట్టివారి జయచంద్ర మాతృమూర్తి శివమ్మ(95) శనివారం వియోగం చెందారు. నేడు స్వగ్రామం గొల్లవారిపల్లిలో ఉదయం 11 గంటలకు శివమ్మ అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు జయచంద్ర తెలిపారు. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అంత్యక్రియల్లో పాల్గొంటారని ఎమ్మెల్యే పిఆర్ఓ సంతోష్‌రెడ్డి తెలియచేశారు. కనుక మండలంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు అధి క సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

## ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశం బలమైన శక్తిగా ఎదగాలన్నది ప్రధాని లక్ష్యం

**- సూపర్ జిఎస్‌టి-సూపర్ సేవింగ్స్ విజయోత్సవ ర్యాలీలో ఎంపి, ఎమ్మెల్యే**




జిఎస్‌టిపై వ్యాపారస్తులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపి, ఎమ్మెల్యే

**కదిరి, అక్టోబర్ 4 ప్రభాతవార్త**

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశాన్ని ఒక బలమైన శక్తిగా ఎదగాలన్నదే ప్రధాని లక్ష్యమని హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె.పార్థసారధి, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం సూపర్ జిఎస్‌టి-సూపర్ సేవింగ్ విజయోత్సవ ర్యాలీ కదిరి పట్టణంలో నిర్వహించారు. ర్యాలీలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె.పార్థసారధి, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్.పార్థసారధిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి, ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోదీ ఆలోచన, విజ్ఞతతో భారతదేశం ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చి దిద్దాలన్న దృఢ సంకల్పంతో మోడీ ముందుకు పోతున్నారన్నారు. జిఎస్‌టిలో పెను మార్పులు తీసుకురావడం జరుగుతోందని, వన్ నేషన్ వన్ ట్యాగ్ అనే నినాదంతో సరళీకృతమైన ఆర్థిక విధానాన్ని తీసుకొచ్చి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఒక బలమైన శక్తిగా ఎదగాలన్నది ప్రధాని ఆలోచన అన్నారు. జిఎస్‌టి 2.0తో రెండు స్లాబుల వ్యవస్థ వచ్చిందని, దీని వల్ల అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ప్రధానంగా రైతుల వ్యవసాయ పరికరాలు, ఎరువుల ధరలతో పాటు కార్లు, ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు సామాన్య ప్రజలకు అందు బాటులోకి వచ్చాయన్నారు. కేంద్రంలో ఎన్‌డిఏ రాష్ట్రంలో చంద్రబాబునాయుడు నేతృత్వంలో డబుల్ ఇంజన్ సర్కారుతో కూటమి ప్రభుత్వం అభివృద్ధిలో దూసుకుపోతోందన్నారు. రాష్ట్రం ఆర్థిక లోటు ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమం జరుగుతోందని, ఇలాంటి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని ఎ మ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇల్షాదున్నిసా బాహుద్దీన్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ భైరవ ప్రసాద్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ పాలవల పవన్‌కుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, మ ఉన్సిపల్ కౌన్సిలర్లు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## మునుపటి బస్సులను యదా విధిగా కొనసాగించాలి



అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**నంబులపూలకుంట, అక్టోబర్ 4 ప్రభాతవార్త**

నంబులపూలకుంట, గాండ్లపెంట, గాలివీడు మండలాలు రాజంపేట, తుమకూరు స్టేట్ హైవేపై ఉన్నవి. కరోనా రాక మునుపు ఈ రోడ్డుపై ఎక్స్‌ప్రెస్ సర్వీసులు తిరిగేవి. కరోనా తర్వాత ఈ రోడ్డుపై ఎక్స్‌ప్రెస్ సర్వీసెస్‌ని ఏపీఎస్ఆర్టీసీ అధికారుల వారు రద్దు చేశారని వాటిని యదావిధిగా నడపాలని ఎన్ శివనాగిరెడ్డి నంబులపూలకుంటలో అధికారులతో విన్నవించారు. నంబులపూలకుంట, గాండ్లపెంట, గాలివీడు మండల ప్రజలు ఎన్నోసార్లు ఏపీఎస్ఆర్టీసీ అధికారుల వారికి లేఖ ఇచ్చినా వారి నుంచి ఎటువంటి స్పందన రాలేదన్నారు. మూడు మండలాల నుంచి కడప, తిరుపతి, బెంగుళూరు, అనంతపురం, నెల్లూరు, చెన్నై, నంద్యాల, పట్టణాలకి ప్రతిరోజు వందలాదిమంది ప్రయాణిస్తూ ఉన్నారని కావున ప్రస్తుతం కదిరి రాయచోటి రోడ్డు డబల్ రోడ్డు పూర్తి అయినందున వాటిని యదావిధిగా నడపాలని మరోసారి కోరుతున్నట్లు తెలియజేశారు.

## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

**నల్లమాడ అక్టోబర్ 04 ప్రభాతవార్త,**

ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో భాగంగా ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం సామాజిక భద్రత కింద రూ.15 వేలు మంజూరు చేయడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి మండల టిడిపి నాయకులు, ఆటో డ్రైవర్లు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఈ కోవాలని ఆటో డ్రైవర్ల సేవలో భాగంగా డ్రైవర్లకు రూ.15 వేలు అందజేసి భరోసానింపాడన్నారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లతో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శివ శంకర, బుట్టి నాగభూషణం నాయుడు, కొత్త మంజునాథ్ రెడ్డి, సోను, పుట్ల రవీంద్ర, బాబావాలి, అగ్గి రాముడు, రవి, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

**మాజీ ఎమ్మెల్యే అత్తర్ ఆధ్వర్యంలో**

## బత్తల హరి ప్రసాద్‌కు సన్మానం



బత్తల హరిప్రసాద్‌ను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే అత్తర్, వైసిపి నాయకులు

**కదిరి, అక్టోబర్ 4 ప్రభాతవార్త**

వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన డాక్టర్ బత్తల హరి ప్రసాద్‌కు మాజీ ఎమ్మెల్యే అత్తార్ ఛాంద్‌బాషా ఆధ్వర్యంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు శనివారం దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అత్తారు ఛాంద్‌బాషా మాట్లాడుతూ.. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతూ కార్యకర్తలకు అండగా ఉంటున్న డా.బత్తలహరి ప్రసాద్‌ను రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా ఎంపిక చేయడం హర్షించ దగ్గ విషయమన్నారు. డాక్టర్ హరి ప్రసాద్ మాట్లాడూతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రీజనల్ కోఆర్డినేటర్ మిథున్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రెట్టింపు బాధ్యతతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని, కష్ట కాలంలో కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఏ కార్యకర్తకు సమస్య వచ్చినా అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ప్రణీత్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా ఎన్నికైన డాక్టర్ బత్తల హరి ప్రసాద్ నివాసానికి నియోజకవర్గంలోని కార్యకర్తలు, నాయకులు శనివారం తండోప తండాలుగా తరలి వచ్చారు. కార్యకర్తలు, నాయకులు ఆయన నివాసంలో దుశ్శాలువా, పూలమాలలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారి గ్రామల్లో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో తనవంతు సహకారం అందించి పరిష్కారంకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నల్లచెరువు, గాండ్లపెంట, ఎన్‌పికుంట మండలాలకు చెందిన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## రెండేళ్ల క్రితం నాటి హత్య కేసును ఛేదించిన పోలీసులు

**- నిందితులు అరెస్ట్ వివరాలు వెల్లడించిన డిఎస్పీ**



మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి శివనారాయణస్వామి

**కదిరి, అక్టోబర్ 4 ప్రభాతవార్త**

జిల్లాలో అనుమాన స్పదంగా మృతి చెంది హిస్టరీగా మారిన పాత కేసులపై జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ప్రత్యేక దృష్టి సారించారు. పాత కేసులను దర్యాప్తు చేసి ముద్దాయిలను కోర్టులో హాజరు పర్చి శిక్ష పడే విధంగా చేయాలని జిల్లా వ్యాప్త పోలీసు అధికారులు ఆదేశించారు. అందులో భాగంగా కదిరి సబ్ డివిజన్ ఫరిధిలో నల్లచెరువు మండలంలో 2023 సంవత్సరంలో అమర్‌నాథ్ అనే వ్యక్తి అదృశ్యం అయ్యారన్న ఫిర్యాదుపై నల్లచెరువు పోలీస్‌స్టేషన్లఓ కేసు నమోదైంది. రెండేళ్ల క్రితం నాటి హత్య కేసు ఛేదించడంతోపాటు ఇందులో ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడంలో డిఎస్పీ శివనారాయణ స్వామి కీలక పాత్ర పోషించారు. కేసుకు సంబంధించిన వివరాలను శనివారం రూరల్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పీ వెల్లడించారు. అనుమానస్పద మృతి కేసులు దర్యాప్తులో భాగంగా నల్లచెరువు మండలం అల్లగుండు గ్రామానికి చెందిన షేక్ దాదాపీర్‌కు, అదే గ్రామానికి చెందిన తంగేడుకుంట అమర్‌నాథ్‌కు పరిచయం ఉందన్నారు. అమర్‌నాథ్ తరచుగా షేక్ దాదాపీర్ ఇంటికి వస్తూ, పోతూ ఉండేవాడని, దాదాపీర్ ఇంటిలో లేని సమయంలో దాదాపీర్ కోసం వచ్చి తన భార్య స్నానం చేస్తుండగా తన సెల్‌ఫోన్‌లో వీడియోను చిత్రీకరించి లైంగిక కోరిక తీర్చాలని అడిగాడని, దాదాపీర్ భార్య కోరిక తీర్చకుంటే వీడియోను గ్రామస్తులకు చూపించి పరువు తీస్తానని అమర్‌నాథ్ బెదిరిస్తున్నారన్నారు. ఈ విషయాన్ని భార్య ద్వారా తెలుసుకున్న దాదాపీర్ తన స్నేహితులు కదిరి పట్టణానికి చెందిన పటాన్ మహ్మద్ యాసిన్, నల్లచెరువు మండలం పటాన్ సాధిక్ బాషాలకు చెప్పి ఎలాగైనా అమర్‌నాథ్‌ను అంతమొందించాలని నిర్ణయించుకుని అందుకు తన స్నేహితులు కూడా ఒప్పుకున్నారన్నారు. పథకం ప్రకారం ముగ్గురు కలిసి 10-6-2023న రాత్రి 11 గంటల సమయంలో కదిరి రూరల్ మండలంలోని దాలప్పగారి పల్లి సమీపంలోని గుట్టవద్దకు ఆటోలో పిలుచుకువచ్చి అతన్ని రాళ్లతో కొట్టి శవాన్ని నల్లచెరువు మండలం తవలం మర్రి పంచాయితీ బంగ్రేపల్లి గ్రామపొలాల్లోని చెర్లోపల్లి డ్యాం వద్దకు శవం కాళ్లకు రాతి బండను తాళ్లతో కట్టి డ్యాంలో వేశారన్నారు. కేసు దర్యాప్తులో భాగంగా ముగ్గురు నిందితులను నిన్నటిదినం (శుక్రవారం) వారి కోసం గాలిస్తుండగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయారన్నారు. వారిని అరెస్టు చేసి, అరెస్టుకు సంబంధించిన ఆటోను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు పంపినట్లు డిఎస్పీ తెలిపారు.

## ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే చర్యలు తప్పవు

**- తహశీల్దారు దేవేంద్రనాయక్**




సభ్యులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

**నంబులపూలకుంట, అక్టోబర్ 4 ప్రభాతవార్త**

మండలంలో చెరువులు, వంకలు, వాగుల్లో ఉన్న ప్రభుత్వ భూమిని ఎవరైనా కబ్జా చేసినట్లైతే చట్టపరమైన చర్యలు తప్పవని తహశీల్దారు దేవేంద్రనాయక్ మండల సర్వ సమయావేశంలో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపిపి ఈటె రాము ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కదిరి నియోజకవర్గం నంబులపూలకుంట మండల కేంద్రంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎంపిడిఒ పార్థసారధి మాట్లాడుతూ.. మండలంలో జరిగిన అభివృద్ధి, అధికారులు మండల అభివృద్ధిపై జరిగిన పనుల వివరాలను వివరించారు. మండలంలో సోలార్ లైట్లు పని చేయడం లేదని, చెత్తా చెదారం, మురుగునీరు రోడ్లపక్కనే వేస్తున్నా అధికారులు పట్టించు కోవడం లేదని కోఆప్షన్ సభ్యులు సుబహాన్ సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మండల వ్యాప్తంగా ప్లాస్టిక్ వాడకూడదని, అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు. పశువైద్యులు, రోడ్లు రవాణా అధికారులు సమావేశానికి హాజరు కాలేదని వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజా ప్రతినిధులు కోరారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



పూజల్లో పాల్గొన్న దృశ్యం

**అమడగూరు, అక్టోబర్ 4 ప్రభాతవార్త**

అమడగూరు మండలం తుమ్మల గ్రామం కొత్తపేట సమీపంలోని తుమ్మల కొండ శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఒక్కపొద్దుల సందర్భంగా రెండవ శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 500 మంది భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చింతా శరత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని అనేకమంది భక్తులు తిరుమలకు వెళ్లలేని పరిస్థితుల్లో తుమ్మల కొండపై వెలసిన శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించి తమ కోరికలు తీర్చించుకుంటుంటారన్నారు. కుటుంబ సమేతంగా భక్తులు వచ్చి తలనీలాలు సమర్పించడం ఇక్కడి ప్రత్యేకత' అన్నారు. ఈ సందర్భంగా హాజరైన భక్తులకు అన్నప్రసాద వితరణను కొట్టు కృష్ణమూర్తి, కొట్టు వెంకటరమణ, కొట్టు వేమ నారాయణ, కొట్టు అమర్‌నాదథ్, కొట్టు రామాంజులు కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేశారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు కొట్టు అశ్వర్థకుమార్, అర్బన్ కార్పోరేషన్ డైరెక్టర్ కాలేనాయక్, నూర్ మహమ్మద్‌లు తుమ్మలకొండ్దను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గోపిశెట్టి శ్రీనివాసులు, బిల్లూరు మహేశ్వర్‌రెడ్డి, రామనేని రామచంద్ర, సరళమ్మ, శ్రీనివాస్‌రెడ్డి, ఆదిమూర్తి, రామ్మోహన్, ఈశ్వరయ్య, అర్చకులు రమణ, తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేకపూజలు

**అమడగూరు, అక్టోబర్ 4 ప్రభాతవార్త**

మండలంలోని ఏ కొత్తపల్లి బొబ్బిలి కోట శ్రీకోదండ రామాలయం, ఆమడగూరు శ్రీచౌడేశ్వరి దేవాలయం, అమడుగూరు శ్రీపంచముఖ ఆంజనేయస్వామి, వీరాంజనేయ స్వామి దేవాలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాల్లో అర్చకులు స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి నూతన వస్త్రాలతో అలంకరించి వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు, పంచామృతాలు పంచిపెట్టారు.



పూజల్లో పాల్గొన్న దృశ్యం

06ATP27_06ATP27.qxd 04-10-2025 PM 10:42 Page 1



## వైభవంగా లక్ష్మినరసింహస్వామి ప్రాకారోత్సవం

**-భక్తులు, పర్యాటకులతో కిటకిటలాడిన పెన్నహోబిళ క్షేత్రం**

ఉరవకొండ, అక్టోబర్ 4 ప్రభాతవార్త


లక్ష్మినరసింహస్వామి పల్లకీ మోస్తున్న ఆలయ ఈవో సి.ఎన్.తిరుమలరెడ్డి సిబ్బంది

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయం లో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం ఆశ్వీయుజ ద్వాదశి శనివారం సాయంత్రం లక్ష్మి నరసింహస్వామి ప్రాకారోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి సి.ఎన్. తిరుమలరెడ్డి పర్యవేక్షణలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తు లను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీరి చ్గా ప్రధానాలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించారు. క్షేత్రం నుండి నీరు పారుతుండటంతో జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు, పర్యాటకులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకొని నీటి జలపాతాల అందాలను తిలకిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరభద్రస్వామి అగ్నిగుండ మహోత్సవం

అగళి, అక్టోబర్ 4 ప్రభాతవార్త

గత 11 రోజులపాటు రోజుకో రూపంలో వీరభద్రస్వామిని అలంకరించి పూజలు నిర్వహించారు. రోజుకోరూపం, ఆభరణాలతో రంగురంగు పూలతో విద్యుత్ దీపాలతో వేధమంత్రోచ్చారణలతో పూజలు నిర్వహించారు. శనివారం రోజు వీరభద్రస్వామి అగ్నిగుండ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ అగ్నిగుండ మహోత్సవంలో వీరభద్ర స్వామి వేషధరణ వేసిన లింగద బీరయ్య నాట్యం పలువురిని ఆకర్షించింది. వీరభద్రస్వామిని పూజించే పూజారులు నిష్టగా ఉండి, ఉపవాస దీక్షల్లో అగ్నిశగలను చేతిలో తీసుకుపోయి లింగద బీరయ్య చల్లని బట్టపై వేస్తారు. అప్పుడు లింగద బీరయ్య వీరభద్రస్వామిపై పాటలు పాడుతూ నృత్యం చేస్తూ, అరటి గెలను కత్తితో నరికిన అనంతరం పొట్టి కాళ్లతో లింగద బీరయ్య అగ్నిగుండంలో ప్రవేశించిన అనంతరం భక్తులుపవాస దీక్షలు ఉండి అగ్నిగుండంలోకి ప్రవేశిస్తారు. ఈ సందర్భంగా దక్షిణయగ్నం కథను కూడా లింగద బీరయ్య వివరిస్తారు. ఈశ్వరునికి కోపం వచ్చి దక్షిణ్ణివధించడం అనే కథ కూడా ఈ అగ్నిగుండం మహోత్సవంలో భక్తులకు వివరిస్తారు. ఆంధ్ర నుంచే కాకుండా ఇతర కర్ణాటక ప్రాంతాల నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు వీరభద్రస్వామి అగ్నిగుండ మహోత్సవానికి హాజరవుతారు. పూజ, అగ్నిగుండం అనంతరం మంగళహారతి తీసుకున్న భక్తులకు ఆయా మండలి వారు అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు.

## అగళి ప్రీమియర్ లీగ్‌లో డేర్ డెవిల్స్ వారియర్స్ విజయం

అగళి, అక్టోబర్ 4 ప్రభాతవార్త


విజేతలు బహుమతిని స్వీకరించిన దృశ్యం

మండల కేంద్రంలోని అగళి ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా అగళి పంచాయితీ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ నిర్వహించారు. ఈ టోర్నీలో ఆరు జట్లు పాల్గొన్నాయి. తుది పోరుకు డేర్ డెవిల్స్ వారియర్స్ వర్సెస్ ఐకాన్ స్టార్స్ ఫైనల్‌కు చేరుకున్నాయి. ఫైనల్స్‌లో డేర్ డెవిల్స్ వారియర్‌విజయం సాధించింది.రన్నర్స్ జట్టుగా ఐకాన్ స్టార్ నిలిపింది. విజయం సాధించిన డేర్ డెవిల్స్ వారియర్స్ కెప్టెన్ మంజునాథ్, దివాకర్లకు ప్రథమ బహుమానం 11,111 రూపాయలు నగదుతోపాటు ట్రోఫీని బహుకరించారు. ద్వితీయ బహుమానంగా రన్నర్ జట్టుకు ఐకాన్ స్టార్ క్యాప్టెన్ స్టూడియో నరసింహమూర్తి, హరీష్‌లకు 6,666 రూపాయలతోపాటు రన్నర్స్ ట్రోఫీని బహుకరించారు. తృతీయ బహుమతిగా బ్లాస్టర్ క్యాప్టెన్ దక్షిత్, నరసింహమూర్తిలకు 4,444 రూపాయలతోపాటు ట్రోఫీని బహుకరించారు.

## పిల్లలను బడికి పంపించండి


విద్యార్థులతో పాటుగా గృహాలను సందర్శిస్తున్న ఉపాధ్యాయులు

వజ్రకరూరు అక్టోబర్ 4 ప్రభాతవార్త

మండలంలోని చావాల గ్రామంలోశనివారం సాయంత్రం 3.30 నుండి 5 గంటల వరకు చాబాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేసులు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి ప్రతి ఇంటికి తిరుగుతూ పిల్లల్ని బడికి పంపించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. చదువుకోవడం వల్లే కలిగే ప్రయోజనాలను తల్లిదండ్రులకు విద్యార్థులకు వివరించారు. పిల్లల విద్యా ప్రమాణాలను పెంపొందించడానికి పాఠశాలలో చేపడుతున్న ప్రత్యేక శిక్షణ శిబిరాలు గురించి చదువు యొక్క ఆవశ్యకతను పిల్లలు ప్రతి రోజు పాఠశాలకు వచ్చేలా తల్లిదండ్రులు చూడాలని కోరారు.

## భోజనంలో నాణ్యత లోపిస్తే ఏజెన్సీ రద్దుకు చర్యలు

వజ్రకరూరు అక్టోబర్ 4 ప్రభాతవార్త


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ 2 తిమ్మప్ప

విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత లోపిస్తే ఏజెన్సీ రద్దుకు చర్యలు తీసుకుంటామని మధ్యాహ్న భోజన నిర్వాహకులను ఎంఈఓ 2 తిమ్మప్ప హెచ్చరించారు. శనివారం ఆయన మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక ఆదర్శ పాఠశాలను సందర్శించి, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని, విద్యార్థులు హాజరు శాతాన్ని, మరుగుదొడ్ల పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఉపాధ్యాయ సిబ్బందికి సూచించారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రతి విద్యార్థిని మెరిట్ స్టూడెంట్ గా తీర్చిదిద్దా లన్నారు.

## జగన్ ఆశయ సాధన కోసం కష్టపడి పని చేద్దాం

**డిజిటల్ బుక్లెట్ విడుదలలో పాల్గొన్న ఈరలక్కప్ప, వాగేష్, హలుకూరుకాంతరాజు**

అమరాపురం అక్టోబర్ 4 ప్రభాతవార్త


డిజిటల్ బుక్ విడుదల చేస్తున్న దృశ్యం

మడకశిర నియోజకవర్గంలో గ్రామస్థాయి నుండి వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి ఆశయ సాధన కోసం వైకాపా నాయకులు కార్యకర్తలు కష్టపడి పని చేద్దామని మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప, అమరాపురం సర్పంచ్ రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి వాగేష్ ,వైకాపా బీసీ విభాగపు రాష్ట్ర ఉపాధ్యక్షుడు యువ నాయకుడు హలుకూరుకాంతరాజు లు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన అమరాపురంలో వైయస్సార్ విగ్రహం వద్ద డిజిటల్ బుక్లెట్ విడుదల కార్యక్రమం మండల వైకాపా కన్వీనర్ త్రీలోక్నాథ్ అధ్యక్షతన శనివారం జరిగింది. అనంతరం విలేకరులతో ముఖ్య నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అరాచకాల ద్వారా వైకాపా నాయకులను ఇబ్బందులకు గురి చేస్తుండడం ద్వారా వికాపా నాయకులు కార్యకర్తలకు డిజిటల్ బుక్ లెట్ ద్వారా తమ సమస్యలను పార్టీ అధిష్టానానికి తెలియజేసే కార్యక్రమాన్ని అధినేత జగన్ చేపట్టినట్లు వారుపేర్కొన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు, లోకేష్‌ల రెడ్‌బుక్ పాలనకు దీటుగా మా ప్రభుత్వం వచ్చిన తక్షణమే డిజిటల్‌బుక్‌ద్వారా వైకాపానాయకులు కార్యకర్తలు వేధించిన వ్యక్తులు ఎంతటివారైనా వదిలే ప్రసక్తిలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈరన్న, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, ఎంపీటీసీలు నారాయణ గౌడ్, ధనుంజయ, నాగభూషణ్, సర్పంచులు బసవనపల్లి నరసింహప్ప, సీ్స సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు శివన్న, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు శివకుమార్, రామకృష్ణారెడ్డి,సీనియర్ నాయకులు పేలుబండ ప్రసాద్, ఆటో తిప్పయ్య, ఏనారాయణ, జెకెమూర్తి,మాజీ సర్పంచ్ జోగేంద్ర,,యంజారప్ప, పంచాయతీ కన్వీనర్లు రవికుమార్, గాళి రవికుమార్ ,మైనారిటీ నాయకుడునబీరసూల్, ఇషాక్ బాషా, మాజీ ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి, బీడీ మూర్తి, సురేష్, గుజ్జర్ బాబు, గోవింద్ ముకుంద, మంజు, బిల్డింగ్ కాంట్రాక్టర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల స్కీం ప్రారంభం

**సంఘీభావంగా ఆటోలతో ర్యాలీ,**

సోమందేపల్లి అక్టోబర్ 4 ప్రభాతవార్త,


ర్యాలీలో పాల్గొన్న ఆటో డ్రైవర్లు తెదేపా నాయకులు

ఆటో, క్యాబ్, ట్యాక్సీ ప్రభుత్వ స్కీం ద్వారా డ్రైవర్ల ఖాతాల్లో రూ.15,000/ చొప్పున ప్రభుత్వం డబ్బులు జమ చేసింది. డ్రైవర్లకు ఆర్థిక సాయం కింద ఖిఆటో డ్రైవర్ల సేవఖి పేరుతో కొత్త పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు.దీంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2,90,996 మంది డ్రైవర్లకు ఈ లబ్ది చేకూరనుంది.అదేవిదంగా పెనుకొండ నియోజకవర్గ వ్యాప్తంగా 1,14,15,000 రూపాయలు 761 మందికి లబ్ది చేకూరగ అందుకు సంఘీభావంగా రాష్ట్ర మంత్రి సవితమ్మ , ఆదేశాలతో వై జంక్షన్ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు పెద్ద ఎత్తున ఆటోలతో ర్యాలీగా బయలు దేరి జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి ప్రత్యక్షప్రసారాన్ని వీక్షించారు.ఈ కార్యక్రమంలో కడప ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు,నగర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకట రమణ, ఆర్డీవో ఆనందరావు, డీఎస్పీ నర్సింహప్ప , అధికారులు, కార్పొరేషన్ డైరెక్టర్లు ,నియోజకవర్గ కూటమి నాయకులు ,కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నంది విగ్రహం చోరీ కేసులో నిందితులు అరెస్టు

**- వివరాలు వెల్లడించిన డిఎస్పీ**

చెన్నేకొత్తపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త


వివరాలను వెల్లడిస్తున్న పోలీసులు

చెన్నెకొత్తపల్లి మండలంలోని వెంకటంపల్లి గ్రామం, అతి పురాతన శివాలయంలో ఇటీవల గుర్తు తెలియని దొంగలు పురాతన రాతి నంది విగ్రహాన్ని దొంగలించిన సంఘటన విధితమే.


విగ్రహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

మంగళవారం నంది విగ్రహం చోరి కేసుపై ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్, చెన్నేకొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో పాత్రికేయల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నంది విగ్రహంచోరీ సంఘటనపై ఈశ్వరప్ప ఫిర్యాదు మేరకు చెన్నేకొత్తపల్లి పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 81/2025 యుఎస్331(4), 305 కేసు నమోదు చేశారు. ఈ కేసును ఛేదించడం కొరకు ధర్మవరం డి.ఎస్.పి, రామగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ ఆదేశాల మేరకు పోలీసులు 3 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. దొంగతనం జరిగిన సమయంలో నిందుతులు ఉపయోగించిన సెల్ టవర్ అలాగే సాంకేతిక ఆధారాలతో ఆ సమయంలో సాంకేతిక పరిజ్ఞానంతో వచ్చి పోవు వాహనాలను పరిశీలించి, లోతుగా దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు. దర్యాప్తులో దొంగతనానికి పాల్పడిన వారిని కనుగొన్నారు. నిందితులను అరెస్ట్ చేసి విచారించగా నిందుతులు నంది విగ్రహాన్ని వాహనంలో తరలించి పావగడకు 50 కిలోమీటర్ల దూరంలో రాతి నంది విగ్రహం ముఖ భాగం, గోపురం భాగం, వెనుక తోక భాగం పగల గొట్టడం జరిగిందన్నారు. పగలుగొట్టిన రాతి నంది విగ్రహాన్ని ఒక పాడు బడ్డ బావిలో పారవేసినట్లు గుర్తించడం జరిగిందన్నారు. నిందితుల నుండి ముఖ భాగం, గోపురం భాగం, వెనుక తోక భాగం పగిలి పోయి ఉన్న రాతి నంది విగ్రహం స్వాధీనం చేసుకున్నట్లు అరెస్ట్ అయిన నిందితులు తెలిపారన్నారు. కర్నాటక రాష్ట్రం, తుమ్కూర్ జిల్లా మధుగిరి తాలుక్ బడవనహళ్లి గ్రామము దొడ్డెరి హోబ్లీకి చెందిన మధుసూదన్, అదేవిధంగా బిసైడ్ న్యూ ఎస్టెంట్‌కు చెందిన దీపక్ బసెట్టి, చిత్రదుర్గ జిల్లా, మొలకాలుమూరు తాలుక్, తుమకూర్లహళ్ళి, భాను ప్రసాద్, తుంకూరు జిల్లా చేలూరుహోబ్లీ తాలూకా చందన్ సి.హరివేసాంద్రాలను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచడం జరిగిందని పోలీసులు తెలిపారు. ప్రధాన సూత్రధారిని అరెస్ట్ చేయాల్సి ఉందన్నారు.

## కృష్ణ జింకకు తీవ్ర గాయాలు కరుణ సొసైటీకి తరలింపు

గోరంట్ల అక్టోబర్ 4 ప్రభాతవార్త


గాయపడ్డ జింకకు చికిత్సలు నిర్వహిస్తున్న దృశ్యం

బుక్కపట్నం రేంజ్ పరిధిలోని గోరంట్ల పట్టణ సమీపం లోని రహదారిలో ఆడ కృష్ణ జింక గాయాలతో పడివుండగా,పేపర్ ఏజెంట్ చంద్ర చూసి అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో అటవీ శాఖ సిబ్బంది జి. రామక్రిష్ణ అక్కడకు చేరుకుని గాయపడిన జింకను పుట్టపర్తి లోని కరుణ సొసైటీకి చికిత్స నిమిత్తం తరలించారు, అలాగే వన్యప్రాణులను ఎవరు గాయపరచరాదని,వన్యప్రాణులను కాపాడాలని కోరారు.

## మహిళల ఆత్మగౌరవం కోసం హంపన్న త్యాగం

గుత్తి, అక్టోబర్ 4 ప్రభాతవార్త


హంపన్న సమాధి వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

బ్రిటిష్ పాలన లో మహిళల మాన ప్రాణ సంర క్షణకై నిరాయుధు డిగా పోరాడి అసువులు బాసిన పోరాట వీరుడు హంపన్న త్యాగం ఎనలేనిదని ప్రజాసైన్స్ వేదిక అధ్యక్షుడు డాక్టర్ సురేష్‌బాబు, మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా, జెవివి రాష్ట్ర నాయకులు ఇస్మాయిల్ తదితరులు పేర్కొన్నారు. గుత్తి పట్టణంలో శనివారం గూలపాళెం హంపన్న 132వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సమాధి వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ సైనికుల బారి నుండి మహిళలను, కేవలం కర్ర సాయంతో ఎదురొడ్డి, వారి తుపాకీ గుళ్లకు బలయ్యాడని వారన్నారు. రైల్వే గేట్ కీపర్‌గా ఆయన ప్రదర్శించిన అసమాన ధైర్య సాహసాలు విలువ కట్టలేనివని వారన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి, నిజాముద్దీన్, 108 శ్రీనివాసులు, ఇషాక్‌బాషా, రామదాసు, అశ్వనాగప్ప, పాల్గొన్నారు.

## వైకాపా యువజన రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన గుత్తి నేతలు

గుత్తి, అక్టోబర్ 4 ప్రభాతవార్త


రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌ను కలిసిన దృశ్యం

వైకాపా యువజన విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డిని శనివారం గుత్తికి చెందిన ఆ పార్టీ నేతలు పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర కార్యదర్శి సివి రంగారెడ్డి ఆధ్వర్యంలో కడపలో మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైకాపా విజయానికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహమ్మద్‌షరీఫ్, సుధీర్‌కుమార్‌రెడ్డి, సాయికుమార్, అమర్‌నాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఇసీ మెంబర్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డిని అభినందించిన లాయర్లు

తాడిమర్రి అక్టోబర్ 4 (ప్రభాతవార్త)


చంద్రశేఖర్ రెడ్డిని సన్మానిస్తున్న అడ్వకేట్లు లోకేశ్వర్ రెడ్డి, నాగిరెడ్డి

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా నియమితులైన తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డికి పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అడ్వకేట్లు మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. శనివారం స్టేట్ జాయింట్ సెక్రెటరీ లు అడ్వకేట్ లోకేశ్వర్ రెడ్డి, అడ్వకేట్ నాగిరెడ్డి, గాండ్లపెంట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి, తోపాటు తాడిమర్రిమండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై స్వీట్లు పంచుకొని ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డికి పార్టీ అధిష్ఠానం తగిన గుర్తింపు ఇచ్చి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గానియమించడం శుభ పరిణామం అని అన్నారు. మునుముందు పార్టీకి మరింత మెరుగైన సేవలు అందించి వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు.

## పండ్ల తోటపెంపకం ద్వారా రైతులకు లాభాలు

**ఎంపీడీవో వెంకట రంగారావు**

తాడిమర్రి అక్టోబర్ 4 (ప్రభాతవార్త)


మామిడి మొక్కలు నాటుతున్న ఎంపీడీవో వెంకట రంగారావు

పళ్ళ తోటల పెంపకంతో అధిక లాభాలు చేకూరుతా యని పళ్ళ తోటల సాగు కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి రైతులకు అన్ని విధాల ప్రోత్సాహకాలను కల్పిస్తోందని ఎంపీడీవో వెంకట రంగారావు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామంలో ముసుగు ఆదినారాయణ అనే రైతు పొలంలో ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన మామిడి చెట్లను నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకట రంగారావు మాట్లాడుతూ రైతుల పొలాల్లో పళ్ళతోటల పెంపకం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ నిధుల ద్వారా మొక్కలు నాటి వాటిని సంరక్షించుకునేందుకు విడతల వారీగా ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని అన్నారు. కావున ప్రతి ఒక్క రైతు పళ్ళతోటల పెంపకంపై ప్రత్యేకదృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ అనిల్ కుమార్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు అనురాధ, వెంకటకృష్ణ, ధర్మవరం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ముసుగు శ్రీనివాసులు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సీతారామలక్ష్మీ,ఫీల్డ్ అసిస్టెంట్ ఈశ్వర్ తేజ, డీలర్ దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాళహస్తి బోర్డు సభ్యులు లక్ష్మినారాయణని సత్కరించిన అంబులెన్స్ రమేష్.

కొత్తచెరువు అక్టోబర్ 4 ప్రభాతవార్త


శ్రీకాళహస్తి బోర్డు సభ్యులు చిన్న పొల్ల లక్ష్మినారాయణ ను సన్మానిస్తున్న దృశ్యం

రాష్ట్రంలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రాలలో శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు సభ్యులుగా కొత్త చెరువు మాజీ జడ్పిటిసి చిన్న పొల్ల లక్ష్మీనారా యణ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది, శుక్రవారం శ్రీశైలం శ్రీకాళహస్తి దేవస్థానానికి సంబంధించిన బోర్డ్ సభ్యులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు శ్రీకాళహస్తి దేవస్థానం సంబంధించిన 16 మంది సభ్యులను నియమించారు వారిలో శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువుకు చెందిన చిన్న పోల్ల లక్ష్మీనారాయణ ను అవకాశం కల్పించారు శనివారం ఆయన స్వగృహంలో తెదేపా చెందిన అంబులెన్స్ రమేష్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి దుశాలవతో సత్కరించారు. అనంతరం ఆయనకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## కుటుంబ కలహలతో ఇద్దరు ఆత్మ హత్యాయత్నం పరిస్థితి విషమం...

**హిందూపురం తరలింపు**

గోరంట్ల అక్టోబర్ 04 ప్రభాతవార్త


గోరంట్ల పోలీస్ స్టేషన్ ఫోటో

గోరంట్ల మండలంలో ఇరువురు కుటుంబ కలహాలతో ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది, వైద్య సిబ్బంది తెలిపిన వివరాల మేరకు గోరంట్ల పట్టణంలో ని చౌడేశ్వరి కాలనీలో డ్రైవర్ గా పనిచేస్తున్న నాగరాజు ( 38) కుటుంబ కలహాలతో సూపర్ వాస్ మోల్ సేవించి అపస్మారక స్థితిలో పడి ఉండగా వెంటనే కుటుంబ సభ్యులు కనుగొని గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, ప్రథమ చికిత్సలు అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు, అలాగే గోరంట్ల మండలం లోని కరావుల పల్లి తండాకు చెందిన తిరుపాల్ నాయక్ (60)అను వ్యక్తి లక్ష్మణ్ రేఖ అను బొద్దింకల మందును సేవించగా ప్రథమ చికిత్సలు అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# విడపనకల్లు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..!

**-భార్యా భర్తలు మృతి, కాళ్ళు విరిగి అనాథగా మారిన నాలుగేళ్ల కొడుకు-ప్రమాదంలో బాలుడితోపాటు మరో నలుగురికి కూడా తీవ్ర గాయాలు-జిల్లా కేంద్రం, ఇతరత్రా ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న ఐదుగురు-అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో రెండు కార్లు ఢీకొని ప్రమాదం**


విడపనకల్లు వద్ద అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో జరిగిన ప్రమాదంలో రెండు కార్లు నుజ్జు నుజ్జు అయిన దృశ్యం


ప్రమాదంలో మృతి చెందిన లావణ్య


చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందిన లావణ్య భర్త రామ్


తీవ్రంగా గాయపడిన కొడుకు నాలుగేళ్ల ఉదయ్ ఆద్విక్


తీవ్రంగా గాయపడిన శ్రీనివాసులు


తీవ్రంగా గాయపడిన తెలుగు నాగిరెడ్డి


తీవ్రంగా గాయపడిన పుల్లయ్య నాయుడు


తీవ్రంగా గాయపడిన సంజీవరెడ్డి

ఉరవకొండ, అక్టోబర్ 4 ప్రభాతవార్త

ఉరవకొండ రూరల్ పోలీస్ సర్కిల్ పరిధిలోని విడపనకల్లువద్ద అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయరహదారిలో శనివారం మధ్యాన్నం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు రామ్ సుధీర్ (40), లావణ్య (30) మృతి చెందగా వారి నాలుగేళ్ల కొడుకు ఉదయ్ ఆద్విక్ కాళ్ళు విరిగి అనాథగా మిగిలాడు. ప్రమాదంలో శ్రీనివాసులు, పుల్లయ్యనాయుడు, సంజీవరెడ్డి, తెలుగు నాగిరెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. రెండు కార్లు ఎదురెదురుగా బలంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. తీవ్రంగా గాయపడిన వారిలో పలువురి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తోంది. పోలీసులు, గాయపడిన వారి ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...

విశాఖపట్టణానికిచెందిన రామ్‌సుధీర్ పెనుకొండ వద్దగల కియాకార్లపరిశ్రమలో పనిచేస్తూ అనంతపురంలో నివాసముంటున్నారు. శనివారం భార్యలావణ్య, నాలుగేళ్లకొడుకు ఉదయ్ ఆద్విక్‌తో కలిసి కర్నాటక రాష్ట్రంలోని ప్రముఖ చారిత్రాత్మక పర్యాటకకేంద్రమైన హంపీకుకారులో బయలుదేరారు. ఈక్రమంలోనే అనంతపురానికే చెందిన శ్రీనివాసులు, పుల్లయ్యనాయుడు, సంజీవరెడ్డి, తెలుగు నాగిరెడ్డిలు కారులో గోవాకు వెళ్లి తిరిగి వస్తుండగా విడపనకల్లు శివార్లలో పెట్రోల్ బంకువద్ద జాతీయ రహదారిలో రెండు కార్లు ఎదురెదురుగా బలంగా ఢీకొనడంతో కార్ల ముందు భాగాలు నుజ్జు నుజ్జు అయిపోగా రెండు కార్లలో ప్రయాణిస్తున్న ఏడుగురు కూడా తీవ్రంగా గాయపడ్డారు. దీంతో స్థానికులు గమనించి వారిని అతికష్టం మీద కార్లలోంచి బయటకు తీశారు. విషయం తెలియగానే విడపనకల్లు ఎస్ఐ ఖాజాహుసేన్ క్షతగాత్రులను స్థానికులు, సిబ్బంది సాయంతో బొలెరో లగేజీ వాహనంలో ఉరవకొండ ఆసుపత్రికి తీసుకురావడానికి ఏర్పాట్లు చేశారు. ప్రమాదంలో తీవ్రంగాగాయపడిన నాలుగేళ్ల బాలుడిని అదే రోడ్డు గుండా వెళుతున్న ఉరవకొండ యుపీఎస్ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ జనార్ధననాయుడు ఆసుపత్రికి తీసుకొచ్చారు. ఇక్కడ అందరికీ చికిత్స అందిస్తుండగానే లావణ్య మృతిచెందగా ఆమె భర్త రామ్ సుధీర్, వారి కొడుకు నాలుగేళ్ల బాలుడు ఉదయ్ ఆద్విక్‌తోపాటు మరొకకారులో ప్రయాణిస్తున్న శ్రీనివాసులు, పుల్లయ్యనాయుడు, సంజీవరెడ్డి, తెలుగు నాగిరెడ్డిలకు కాళ్లు,చేతులు విరిగిపోయి తీవ్రంగా గాయపడగా విపరీతంగా రక్తస్రావం జరిగింది. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం 108తోపాటు వివిధ ప్రైవేటు అంబులెన్స్‌లో తీవ్రంగా గాయపడిన వారందరినీ వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రామ్‌సుధీర్ రాత్రి మరణించగా ఇందులో కొందరి పరిస్థితి ఆందోళన కరంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదంలో భార్యా భర్తలు ఇరువురూ మరణించగా అభం శుభం తెలియని వారి నాలుగేళ్ల కుమారుడు ఉదయ్ ఆద్విక్ తీవ్రంగా గాయపడి అనాథగా మిగలడం అందరినీ కలిచివేస్తోంది. ప్రమాద విషయం తెలియగానే యుపీఎస్ సీఐ బి.మహానంది ఘటనా స్థలాన్ని పరిశీలించి జాతీయ రహదారిలో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా ఏర్పాటు చేసి ఆసుపత్రిలో క్షతగాత్రులకు అవసరమైన వైద్యం అందేలా దగ్గరుండి చర్యలు చేపట్టారు.

09ATP27_09ATP27.qxd 04-10-2025 PM 11:07 Page 1



# ఉరవకొండలో వైభవంగా దుర్గామాత నిమజ్జనోత్సవం

**-12 రోజులపాటు వివిధ రూపాల్లో దర్శనమిచ్చిన అమ్మవారు**

**ఉరవకొండ, అక్టోబర్ 4 ప్రభాతవార్త**



ఇందిరానగర్‌లో దసరా శరన్నవరాత్రుల్లో కొలువుదీర్చిన దుర్గామాత విగ్రహాన్ని నిమజ్జనానికి తరలిస్తున్న దృశ్యం

పట్టణంలోని ఇందిరానగర్‌లో దసరా శరన్నవ రాత్రుల సందర్భంగా కొలువు దీర్చిన దుర్గామాత విగ్రహం నిమజ్జనోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈనెల 22వ తేదీన ఉత్సవాలు ప్రారంభంరోజు అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేయగా అమ్మవారు ఒక్కో రోజు ఒక్కో రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ క్రమంలో అమ్మవారి విగ్రహాన్ని ఉత్సవ సమితి సభ్యులు భారీ ఊరేగింపుగా బాణాసంచా పేల్చుతూ దప్పువాయిద్యాల నడుమ తరలించి పెన్నానది పరివాహక ప్రాంతమైన ఏటి గంగమ్మలో నిమజ్జనం గావించారు. అమ్మవారి విగ్రహం ఊరేగింపులో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పంచముఖ ఆంజినేయస్వామి ఆలయంలో విశేష పూజలు

**-భక్తులతో కిటకిటలాడిన ఆలయం**



పంచముఖ ఆంజినేయస్వామి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం ←
స్వామివారి ఉత్సవమూర్తికు పూజలు చేసిన దృశ్యం →



**ఉరవకొండ, అక్టోబర్ 4 ప్రభాతవార్త**

పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలోగల పంచముఖ ఆంజినేయస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం ఆశ్వీయుజ శుద్ధ ద్వాదశి శనివారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ అర్చకులు సాయిక్రిష్ణ ఆధ్వర్యంలో ఉదయం స్వామివారి మూలవిరాట్‌కు అభిషేకాలు, ఆకుపూజలు నిర్వహించారు. ఉత్సవమూర్తికి వివిధ రకాల పూజలతో ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారికి దర్శించుకొని అర్చనలు, పూజలు చేయించగా వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# చిత్రలింగేశ్వరస్వామి కావల్లమ్మ వేడుకల్లో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు



వేడుకల్లో పాల్గొన్న దృశ్యం

**అగళి, అక్టోబర్ 4 ప్రభాతవార్త**

దసరా శరణ్ణవరాత్రి వేడుకల అనంతరం మండల పరిధిలోని మధూడి గొల్లహట్టిలో వెలసిన చిత్ర లింగేశ్వరస్వామి, కావలమ్మ, రంగనాథస్వామితోపాటు కొమడేపల్లిలో వెలసిన గొల్లహట్టి గ్రామ దేవత వేడుకల్లో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతియేటా ఆనవాయితీగా దసరా ఉత్సవాల అనంతరం ఘనంగా ఈ దేవుళ్లకు వేడుకలు జరపడం ఆనవాయితీ అన్నారు. రంగురంగు పూలతో, విద్యుత్ దీపాలతో, ఆభరణాలతో దేవతా మూర్తులను అలంకరించారు. దేవుళ్లను పల్లకిలో ఊరేగించారు. మహా మంగళహారతి అనంతరం తీర్థప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ కెంచు యాదవ్, తెలుగుదేశం మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్, మాజీ ఎంపిపిలు బసవరాజు, నరసింహప్ప, జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

# గోపాలపురంలో బాబు సూరిటీ మోసం గ్యారంటీ



పథకాల గురించి ఆరాధిస్తున్న వైసిపి నాయకులు

**కనేకల్లు అక్టోబర్ 04 ప్రభాతవార్త**

కనేకల్ మండలం గోపులాపురం గ్రామమునందు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం జరిగిన ది ఈ కార్యక్రమంలో ప్రజల నుండి భారీగా స్పందన వచ్చినది పథకాలు కొన్ని రాలేదని వారు తెలియజేసినారు కార్యక్రమంలో మండల కన్వీనర్ అనుబంధ విభాగం అధ్యక్షులు వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# మృతదేహం కోసం గాలింపు



హంద్రీనీవా కాలువ వద్ద మృతదేహాన్ని గాలిస్తున్న పోలీసులు

**వజ్రకరూర్ అక్టోబర్ 4 ప్రభాతవార్త**

మండలంలోని చాయాపురం వద్దనున్న హంద్రీనీవా కాలువలో ఈనెల 1న ఆయుధ పూజ సందర్భంగా విద్యుత్ మోటారుకు పూజ చేయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో పడి కొట్టుకుపోయిన రామాంజనేయులు (69) మృతదేహం కోసం శనివారం వజ్రకరూరు పోలీసులు గుంతకల్లు ఫైర్ సిబ్బంది, స్థానికుల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. కాలువ గట్లను పరిశీలించారు. ఛాయా పురం వద్ద నుండి రాగులపాడు వద్ద నున్న లిఫ్ట్ వరకు కాలువకు ఇరువైపులా స్థానికులు కుటుంబ సభ్యులు అధికారులు వెతికారు. ఆచూకీ లభించలేదు. ఆనవాళ్లు ఏవైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని స్థానికులకు సూచించారు కేసు నమోదు చేసినట్టు ఎస్సై నాగ స్వామి తెలిపారు.

# ప్రజల ఆరోగ్యమే మాకు ముఖ్యం... ఎమ్ ఎల్ ఎ, రాజు.



ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎం. ఎస్. రాజు

**మడకశిర టౌన్ అక్టోబర్ 4 ప్రభాతవార్త.**

మడకశిర నియోజకవర్గంలో పట్టణంలోని శనివారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ప్రజలకు అన్నివేళలా డాక్టర్లు అందుబాటులో ఉండాలని, ప్రజల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని, రోగులకు గౌరవం ఇస్తు, రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యుల కు సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే రాజు డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరిటెంట్ డాక్టర్ శశిరేఖ, డాక్టర్ వెంకటరమణ నాయక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ తపాలా వారోత్సవాలు సందర్భంగా ఆధార్ క్యాంపులు

**బత్తలపల్లి అక్టోబర్ 4 ప్రభాతవార్త**

జాతీయ తపాల వారోత్సవాలలో భాగంగా ధర్మవరం డివిజన్ పరిధిలోని ప్రజలందరికీ అక్టోబర్ 8 నుండి 14 వరకు ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు పోస్టల్ ఇన్స్పెక్టర్ రాజేష్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అక్టోబర్ 6 నుండి 10వ తేదీ వరకు జరిగే జాతీయ తపాలా వారోత్సవాలు 2025లో భాగంగా, తపాలా శాఖ ధర్మవరం హెడ్ పోస్ట్ ఆఫీస్, ధర్మవరం ఆర్ఎస్ పోస్ట్ ఆఫీస్, ప్రజలకు సౌకర్యవంతమైన ఆధార్ నమోదు (ఎన్‌రోల్‌మెంట్) అప్‌డేట్ సేవలను అందించడానికి గాను అక్టోబర్ 8 నుండి 14 వరకు డివిజన్ అంతటా ఆధార్ క్యాంపులను నిర్వహించనుందన్నారు. దీనివల్ల పౌరులు ఆధార్ సేవలను సులభంగా పొందగలుగుతారన్నారు. వారం రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో, పౌరులందరికీ ఆధార్ నమోదు, జనాభా సంబంధిత బయోమెట్రిక్ అప్‌డేట్‌లు, అదేవిధంగా తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్, సేవలు అందుబాటులో ఉంటాఎన్నారు. ఆధార్ నమోదు (ఎన్‌రోల్‌మెంట్) సేవలు ఉచితంగా అందించబడతాయన్నారు. అలాగే 5 నుండి 7 సంవత్సరాలు, 15 నుండి 17 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలకు తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్‌లు కూడా ఉచితంగా అందించబడుతుందన్నారు. అదనంగా, 7 నుండి 15 సంవత్సరాల వయస్సు గల పిల్లల కోసం చేసే తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్ 1 లకు అప్‌డేట్ సంబంధించి, 01.10.2025 నుండి 30.09.2026 వరకు ఒక సంవత్సరం పాటు రుసుములను మినహాయించిందన్నారు. ఇది మాత్రమే కాకుండా, ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, తపాలా శాఖ ఆర్థిక చేరికను ప్రోత్సహించేందుకు పోస్ట్ ఆఫీస్ పొదుపు బ్యాంకు ఖాతాలు, పది సంవత్సరాల లోపు ఆడపిల్లల కోసం సుకన్య సమృద్ధి యోజన ఖాతాలు, మగ పిల్లల కోసం పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలను తెరుచుకొనే వెసులుబాటు కూడా కల్పిస్తుందన్నారు. తపాలా శాఖ సాధారణ ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులు, యువత, ఈ క్యాంపుల ద్వారా అందుబాటులో ఉన్న ఆధార్, ఆర్థిక సేవలను వినియోగించుకుని లబ్ధి పొందాలని కోరారు.

# కన్నుల పండుగలా లింగారెడ్డిపల్లిలో దుర్గామాత ఊరేగింపు

**బత్తలపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త**



లింగారెడ్డిపల్లిలో దుర్గామాత ఊరేగింపు

మండలంలోని లింగారెడ్డిపల్లి గ్రామంలో దసరా ఉత్సవాల సందర్భంగా దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు, అలంకరణలతో భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు సమిష్టిగా పాల్గొని దుర్గామాత ఉత్సవాన్ని కనుల పండుగగా మార్చారు. ఉదయం నుంచే ఆలయంలో భక్తుల రద్దీ పెరిగి, మహిళలు సంప్రదాయ వేషధారణలో దుర్గామాతకు బోనాలు, పసుపు, కుంకుమ, నైవేద్యాలు సమర్పించారు. సాయంత్రం వేళ భక్తి సంగీతం నడుమ దుర్గామాత ఊరేగింపును భవ్యంగా నిర్వహించారు. గ్రామం నడి ఒడ్డున నుంచి ప్రారంభమైన ఊరేగింపు గ్రామ ప్రధాన వీధుల గుండా కొనసాగి తిరిగి ఆలయంలో ముగిసింది. ఈ సందర్భంగా డప్పు బృందాలు, భజన బృందాలు, కోలాటాలు, మహిళల హారతులు ఉత్సవ వాతావరణాన్ని మరింత ఆహ్లాదకరంగా మార్చాయి. గ్రామ యువతులు, పిల్లలు దుర్గామాత వాహనాన్ని అలంకరించడంలో చురుకుగా పాల్గొన్నారు. స్థానిక పెద్దలు, యువక సంఘాలు, మహిళా సంఘాల సహకారంతో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఉత్సవాన్ని వీక్షించడానికి చుట్టుపక్కల గ్రామాల నుంచీ భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దుర్గామాత ఆశీర్వాదంతో అందరికీ సుఖశాంతులు కలగాలని గ్రామ పెద్దలు ఆకాంక్షించారు.

# డ్రైనేజీ,రోడ్డు సమస్య తో ప్రజల ఇబ్బందులు

**సోమందేపల్లి అక్టోబర్ 4 ప్రభాత వార్త**

మండల కేంద్రంలోని బాలాజీ నగర్‌లో రంగ పిక్చర్ ప్యాలెస్ వెనుక డ్రైనేజీ, రోడ్డు సమస్య ఉందని మురుగునీరుతో చాలా ఇబ్బంది పడుతున్నా మంటూ కాలనీవాసులు సమాచారం అందించారు బాలాజీ నగర్ వాసులు, వెంటనే ఆస్థలానికివెళ్లి సమస్యను చిత్రీకరించి విషయాన్ని అధికారులకు, తెదేపా నాయకులకు తెలపగా, మండల కన్వీనర్ నడింపల్లి వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు వడ్డే సూరి బాలాజీ నగర్ కు వచ్చారు, డ్రైనేజీ, రోడ్డు సమస్యను పరిశీలించి, కాలనీవాసుల సమస్యలు విన్నారు, గతంలో రోడ్లు డ్రైనేజీ వేసిన వారు సరైన మార్గంలో ఇవి వేయలేదని, డ్రైనేజీ వేయడానికి రైతులతో మేము సంప్రదించామని, ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా నూతన డ్రైనేజీ వేసి, రోడ్డు పనులు చేయిస్తామని నడింపల్లి వెంకటేష్, వడ్డీ సూరి కాలనీవాసులు కుహమీ ఇచ్చారు, మురుగునీరు మీ ఇళ్ళ ముందుకు రాకుండా తాత్కాలికంగా ఇంకుడు కుంత తీయించి, ఆ మురుకు నీరును అందులో వెళ్లేలాగా చర్యలు చేపడతా మన్నారు, ఈ విషయం తెలుసుకున్న కొత్తపల్లి జెసిబి రంగా తన సొంత జెసిబి తో డ్రైనేజీని శుభ్రం చేసి, మండల కన్వీనర్ నడింపల్లి వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు వడ్డే సూరి సూచనలు సలహాలతో తాత్కాలిక ఇంకుడు గుంత ఏర్పాటు చేశారు, కాలనీవాసులతో నాయకులు మాట్లాడుతూ ప్రజల సమస్యలు తీర్చడానికే కూటమి ప్రభుత్వం ఉందని, రాష్ట్ర మంత్రి సవితమ్మ ఆదేశాలతో ప్రజలకు నిత్యం మా నాయకులు అందుబాటులో ఉండి, మీ సమస్యలు కష్టాలు తీర్చడానికి కృషి చేస్తామన్నారు, సమస్యను వెంటనే తాత్కాలికంగా పరిష్కరించినందుకు మండల కన్వీనర్ నడిమిపల్లి వెంకటేష్, పట్టణ అధ్యక్షులు వడ్డే సూరి, జెసిబి రంగాకు, అదేవిధంగా మూడు నెలల సమస్యను అధికారుల దృష్టికి, నాయకుల దృష్టికి తీసుకువెళ్లి 30 నిమిషాల్లో సమస్యకు దారి చూపినందుకు కాలనీవాసులు ధన్యవాదాలు తెలిపారు.



జెసిబి సాయంతో డ్రైనేజ్ సమస్య పరిష్కరిస్తున్న టిడిపి నాయకులు

# అంగరంగ వైభవంగా కన్యకా పరమేశ్వరి దేవి మూలవిరాట్ కు పుష్పాభిషేకం

**ధర్మవరం రూరల్ అక్టోబర్04 ప్రభాతవార్త**



వాసవి కన్యకా పరమేశ్వరి దేవి మూలవిరాట్‌కు పుష్పాభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

దసరా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా స్థానిక కెపిటి స్ట్రీట్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి మూలవిరాట్ కు శనివారం ఆలయ అర్చకులు చంద్రశేఖర్ శర్మ, నారాయణ శాస్త్రి ఆధ్వర్యం లో అభిషేక కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని కేపిటి స్ట్రీట్, మెయిన్ బజార్, తేరు బజార్ కు చెందిన ఆర్యవైశ్యుల పుష్పాభిషేక కార్యక్రమానికి పూజాదాతలుగా వ్యవహరించారు. శనివారం ఉదయం వివిధ రకాల పుష్పాలతో కన్యకా పరమేశ్వరి దేవి మూలవిరాట్ కు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి పుష్పాభిషేక కార్యక్రమాన్ని శాస్రోక్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు మహా మంగళహారతిని నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు జూటూరు రమణయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్లంపల్లి సుదర్శన్ గుప్త, దేవాలయ కమిటీ చైర్మన్ పిన్ను శ్రీనివాస ప్రసాద్, ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి తబ్జుల్ శ్రీనివాసులు, కోశాధికారి పిన్ను అశోక్ కుమార్, పి ఆర్ ఓ గ్రంథే శ్రీనివాసులు, రుసుముల ఇంచార్జ్ ఎన్ఎస్ కృష్ణమోహన్, దేవాలయ కమిటీ వైస్ చైర్మన్లు రాజా గోవింద్, గూడూరు శ్రీనివాసులు, ఆర్యవైశ్య యువజన సంఘం, ఆర్యవైశ్య వాసవి మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే రోగాలు దూరం - సిడిపిఓ సరస్వతి

**బత్తలపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఓ సరస్వతి

ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకుంటే రోగాలు దరిచేరవని సిడిపిఓ సరస్వతి అన్నారు. సెప్టెంబరు 17 నుండి అక్టోబరు 16 వరకు జరుగుతున్న పోషణ్ మా మాసోత్సవాల్లో బాగంగా శనివారం బత్తలపల్లి ప్రాజెక్టు సిడిపిఓ సరస్వతి ఆదేశాల మేరకు ఐసిడియస్ సూపర్ వైజర్ ఎర్రమ్మ ఆధ్వర్యంలో పోషణ్ మా వేడుకను శనివారం మాల్యవంతంలోని 1 వ అంగన్ వాడి కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిడిపిఓ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ గురించి వివరించారు. సమావేశానికి హాజరైన వారితో పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా బాలింతలకు పలు సూచనలు, సలహాలు అందించారు. అదేవిధంగా సరైన పౌష్టికాహారంతీసుకోవాలని, ఎక్కువగా చిరుధాన్యాలు తినాలన్నారు. గర్భవతులు, బాలింతలు సమయానికి సరైన ఆహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్లు, ఎమ్మెస్కే వర్ష, బాలింతలు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా శ్రీసీతారామచంద్రస్వామి ధ్వజస్థంభం ప్రతిష్ట కార్యక్రమం

**భక్తి పారవశ్యంలో గ్రామస్థులు**

**బత్తలపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త**



ఆలయం ముందు ప్రతిష్టించిన ధ్వజస్థంభం

మండలంలోని గంటాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం ఎదుట ధ్వజస్థంభ ప్రతిష్ట కార్యక్రమంను భారీగా తరలివచ్చిన భక్త జనసందోహం మధ్య వైభవోపేతంగా గ్రామ పెద్దలు నిర్వహించారు. శనివారం వేదపండితులు పార్థసారథికరు ఆధ్వర్యంలో 11 మంది వేదపండితులు, దేవాలయ అర్చకులు గోపాలు, ధ్వజస్థంభం దాతలు చీనీకాయల వ్యాపారి జాంపుల వెంకటరాముడు కుమారులు వెంకటేష్, జయరాములు. శ్రీనివాసులు తమ కుటుంబ సభ్యులతో కలిసి దేవాలయంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామ పెద్దలు సైతం పూజల్లో పాల్గొన్నారు. శనివారం ఉదయం ప్రాతఃకాల పూజ, శ్రీగణపతి నవగ్రహ సహిత, మూల మంత్రహోమములు, శ్రీసుందరకాండ పారాయణము, ధ్వజస్థంభానికి పంచామృతాభిషేకం అనంతరం రెండు క్రేన్ ల సహాయంతో 30 అడుగులు ఉన్న ధ్వజస్థంభాన్ని జయజయ ధ్వనుల మధ్య ప్రతిష్టింపజేశారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని పూజల్లో పాల్గొన్నారు. ప్రతిష్ట అనంతరం ధ్వజస్థంబానికి నారికేళాలను సమర్పించారు. అనంతరం సాయంత్రం మూల విగ్రహములు గ్రామోత్సవం, శిఖర కలశస్థాపన, శయ్యాది వాస దాన్యాది వాసములు దీక్షా హోమము, వేద స్వస్తి, మహామంగళ నీరాజనము ఆనంతరం తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమానికి తరలివచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు, అలయ కమిటి సభ్యులు. గ్రామస్థులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శత జయంతి వేడుకల్లో...ఆర్ఎస్ఎస్ నేతలు

**-వానవోలు రంగనాథస్వామి గుడిలో ప్రత్యేక కార్యక్రమాలు**

**-ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్ఎస్ఎస్ వక్త దేవిస్వామి**

**గోరంట్ల, అక్టోబర్ 4 ప్రభాతవార్త**



సమావేశంలో ఆర్ఎస్ఎస్ నేతలు

గోరంట్ల మండలంలోని వానవోలు గ్రామ సమీపంలో గల అతి పురాతన రంగ నాథస్వామి దేవాలయంలో శనివారం ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలకు ఆర్ఎస్ఎస్ వక్త డాక్టర్ దేవిస్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎఫ్ జిల్లా ధర్మ ప్రచారక్ బూర్గుల సుధాకర, ఎస్ఎస్ఎఫ్ ఖండ ధర్మ ప్రచారక్ లక్ష్మినారాయణ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు సాయినాథ్‌రెడ్డి, గంగంపల్లి పూల గంగాధర్, పూల వరుణ్ రాయల్, ఈడిగ బాలకృష్ణ, కె.రామచంద్రరావు, వానవోలు ఎస్ఎస్ఎఫ్ కార్యకర్తలు లింగమయ్య, అక్కులప్ప, గంగాద్రి, లక్ష్మీనరసమ్మ, రామాంజనమ్మ, ఆలయ అర్చకులు శ్రీధర్, గ్రామస్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హాజరైన ప్రముఖులు, ప్రజలు →



# బూదిలి పది విద్యార్థులకు...పది రోజుల ఇంటర్నిప్ ప్రోగ్రామ్స్

**గోరంట్ల, అక్టోబర్ 4 ప్రభాతవార్త**



దుకాణంలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం వృత్తి విద్య కోర్సులు నిర్వహిస్తున్నట్లు ఇంటర్షిప్ నిర్వాహకులు ప్రమీల తెలిపారు. దసరా సెలవులను పురస్కరించు కొని 20 మంది విద్యార్థులకు పట్టణంలోని పలు ప్రాంతాల్లో శనివారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా సూపర్ మార్కెట్లు, ఫాన్సీ స్టోర్లు, బట్టల దుకాణాలు, పాల డైరీలు, రిటైల్ మార్కెటింగ్ షాపులలో జరిగే పలు రకాల వ్యాపారాలకు సంబంధించిన అనేక విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బూదిలి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, ఒకేషనల్‌ట్రైనర్ ప్రమీలతోపాటు విద్యార్థులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైలులో ప్రయాణికుడు మృతి

**గుత్తి, అక్టోబర్ 4 ప్రభాతవార్త**



రైల్లో ప్రయాణికుడు మరణించిన దృశ్యం

రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తున్న ఇస్మాయిల్‌సాబ్ (42) అనే ప్రయాణికుడు మృతి చెందాడు. కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా జిల్లాకు చెందిన ఇతడు జనరల్ బోగీలో ప్రయాణిస్తూ అకస్మాత్తుగా అనారోగ్యానికి గురయ్యాడు. గమనించిన తోటి ప్రయాణికులు సమాచారం అందించగా రైల్వే పోలీసులు అతడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించాడని వైద్యులు ధృవీకరించారు. ఈ సంఘటనపై రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# రైలు కిందపడి వృద్ధుడు ఆత్మహత్య



రైలు కిందపడి వ్యక్తి మరణించిన దృశ్యం

**గుత్తి, అక్టోబర్ 4 ప్రభాతవార్త**

గుత్తి రైల్వే జిఆర్‌పి పరిధిలోని కల్లూరు సమీపంలో గుర్తుతెలియని వృద్ధుడు రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇతనికి దాదాపు 60 నుండి 65 సంవత్సరాల వయసు ఉంటుంది. ఈ సంఘటన పామిడి కల్లూరు రైల్వే స్టేషన్ల నడుమ చోటు చేసుకుంది. ఈ సంఘటనపై గుత్తి రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# పార్టీలో పట్టు బిగిద్దాం అసెంబ్లీలో జెండా ఎగురవేద్దాం

**మండలంలో పర్యటించిన జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్**



మాజీ మంత్రిని గజమాలతో సన్మానిస్తున్న నాయకులు.

**గోరంట్ల అక్టోబర్ 04 ప్రభాతవార్త**

గోరంట్ల మండలంలోని వెంకట రమణపల్లి పంచాయతీ శెట్టిచిన్నంపల్లి గ్రామం నందు పలు ముఖ్య నాయకులను కలిసి పార్టీ గెలుపు కోసం అందరూ కష్టపడి పనిచేయాలని, నియోజకవర్గంలో ఈ సారి వై.యస్.అర్.సీపీ జెండా ఎగురవేయాలని శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి ఉషశ్రీ చరణ్ కోరారు, ఈ సందర్భంగా ఆమె మండలంలో వివిధ పంచాయితీలలో పర్యటించారు, అలాగే యువ నాయకుడు శివప్రసాద్ రెడ్డి గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు గాయపడడంతో శాస్త్రచికిత్స అనంతరం వారి స్వగృహానికి వెళ్లి శివప్రసాద్ రెడ్డిను పరామర్శించారు, అలాగే కొండాపురం పంచాయితీ చలమయ్య గారి పల్లి గ్రామం నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంకట రెడ్డి గత కొద్ది రోజుల క్రితం మరణించడంతో వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు, కమ్మవారిపల్లి పంచాయతీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంకట రంగారెడ్డి కంటికి శాస్త్రచికిత్స చేయించుకోవడంతో అనంతరం వారి స్వగృహానికి వెళ్లి వెంకటరంగారెడ్డి ని పరామర్శించారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటేష్, పట్టణ కన్వీనర్ మేదర శంకర్, సర్పంచ్ అశ్వర్థ రెడ్డి, ఉప సర్పంచ్ రాజారెడ్డి, ఉమాశంకర్ రెడ్డి, పోతుల రామకృష్ణ రెడ్డి, రఘురామి రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాసులు, పులేరు సురేష్ రెడ్డి, ప్రతాప్ సింగ్ ,మాజీ సర్పంచ్ శివారెడ్డితో పాటు గోరంట్ల, సోమందేపల్లి, పరిగి మండలాల ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రీమియర్ లీగ్ విజేత బెంచ్ కొట్టాల హసీమ్ 8 టీం

**- బహుమతులు ప్రదానం చేసిన చికెన్ జగన్**



బహుమతులు ప్రదానం చేసిన దృశ్యం

**గుంతకల్లు, అక్టోబర్ 4 ప్రభాతవార్త**

దసరా పండుగ సందర్భంగా నిర్వహించిన గుంతకల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో బెంచ్ కొట్టాలకు చెందిన హసీమ్ 8 టీం విజేతగా నిలిచింది. మోదీనాబాద్ యంగ్ స్టార్ టీం ద్వితీయ బహుమతి సాధించింది. విజేతలకు 37వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ చికెన్ జగన్ బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతిగా 10 వేలు, 2వ బహుమతిగా 5 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల జగన్నాథ్, 4వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ నగర దోన రవికుమార్, 33వ వార్డు ఇన్‌చార్జ్ నగర దోన వీరేష్, టిడిపి నాయకులు అంజి, నిర్వాహకులు నవీన్, భరత్, ఆనంద్, వీరేష్, శాంతిరాజ్, పాల్, తదితరులు పాల్గొన్నారు.

